విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారీగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    ఆదివారం 4 ఆగస్టు 2024    పేజీలు : 4 వేల : 2.00


## ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులకు
# ఇండియన్ ఎంబసీ కీలక సూచన



**మన వార్త** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులకు ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు జారీ చేసింది. ఆ దేశంలో ఉన్న భారత పౌరులంతా చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.కచ్చితంగా భద్రతా నియమాలను పాటించాలని అడ్వైజరీ జారీ చేసింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పలు భారతీయ విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. భారత పౌరుల ప్రయాణాలకు సంబంధించి లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీ జారీచేసిన మరుసటి రోజు ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం మన పౌరులను అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు జాగ్రత్తగా వ్యవహరించండని అడ్వైజరీలో పేర్కొంది. దేశంలో అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని.. సురక్షిత ప్రదేశాలకు దగ్గర్లో ఉండాలని తెలిపింది. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. మన దేశ పౌరుల భద్రతకు సంబంధించి ఇజ్రాయెల్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని వెల్లడించింది. ఇంగ్లీష్, హిందీ, తెలుగు, కన్నడ భాషల్లోనూ అడ్వైజరీ జారీ చేసి అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన నంబర్లను పోస్టు చేసింది.

# వరద తాకిడికి ఊరే మాయం



**మన వార్త** హిమాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి. అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఒక ఊరు మొత్తంకొట్టుకు పోయింది.సమేజ్ గ్రామం కనిపించ కుండా పోయింది. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ఊరు మొత్తం కొట్టుకుపోయింది.ఒక్క ఇల్లు మాత్రం....ఊరంతా పోయినా ఒకే ఒక ఇల్లు మాత్రం మిగిలింది. సమేజ్ గ్రామంలోని అనితా దేవికి చెందిన ఇల్లు మాత్రమే వరదల్లో కొట్టుకుపోకుండా మిగిలిపోయింది. వరద తాకిడికి ఈ గ్రామంలోని ప్రజలు భయపడి దగ్గరలోని కాళీమాత ఆలయం వద్ద తలదాచుకున్నామని, అదే తమను రక్షించిందని అనితా దేవి తెలిపారు. ఊరంతా కొట్టుకుపోవడంతో వందలాది మంది నిరాశ్రయులయ్యారు.

# శ్రీశైలంకు భక్తులు, పర్యాటకులు క్యూ...




**మన వార్త** శ్రీశైలంకు భక్తులు, పర్యాటకులు క్యూ కట్టారు. శని, ఆదివారాలు సెలవులు కావడంతో హైదరాబాద్, కర్నూల్, నంద్యాల, ఉమ్మడి పాలమూరు, నల్లగొండ జిల్లాల నుంచి పెద్ద ఎత్తును ప్రజలు తరలివచ్చారు.రెండేండ్ల తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ అందాలను దగ్గరుండి చూసేందుకు వేలాదిగా పోటెత్తారు. ఇప్పటికే శనివారం దాదాపు 70 వేల మంది యాత్రికులు వచ్చారు. ఆదివారం సెలవు కావడంతో దాదాపు లక్ష మంది వరకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని శ్రీశైలం అధికారులు తెలిపారు. కాగా, డ్యామ్ గేట్లు తెరవడంతో ప్రాజెక్టు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా వాహనాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు.


## మంత్రి పొన్నం విస్తృత పర్యటన...
# రుణమాఫీ అమలు పై రైతులతో ముచ్చట్లు



**మన వార్త** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శనివారం విస్తృత పర్యటనలతో సందడి చేశారు.రుణమాఫీ పథకంపై రైతుల మనోగతాన్ని తెలుసుకునే క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వరినాట్ల పనుల్లో ఉన్న రైతులను కలిసి వారితో ముచ్చటించారు. హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండలంలోని చిన్న ములకనూరు వెళ్తుండగా దారిలో వరి నాట్లు వేస్తున్న రైతుల వద్దకు మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ చేసిందని ఇప్పటికే లక్ష ,లక్ష 50 వేల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తయిందని వారికి వెల్లడించారు. రుణమాఫీ పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎవరైనా రైతు రుణమాఫీ కానీ రైతులుంటే వారు మండల వ్యవసాయధికారిని కలిసి వివరాలు ఇవ్వాలని రైతులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల కోసం కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేయనున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురు మామిడి , సైదాపుర్ మండలాల్లో బైక్ పై పలు గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల మరణించిన వారి కుటుంబాలను, పలు ప్రమాదాలలో గాయపడిన వారిని పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీనిచ్చారు. మార్గమధ్యలో ఆర్టీసీ బస్సులో వెలుతున్న ప్రయాణికులను పలకరించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో బస్సు ప్రయాణ తీరుతెన్నులను తెలుసుకున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# నిజంగానే టీ తాగితే తలనొప్పి తగ్గుతుందా..



**మన వార్త** టీ అంటే ఇష్టపడని వారు ఉండరు. ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. కొందరు రోజుకు ఒకసారి తాగి మరికొందరు రోజుకు రెండు లేదా మూడు సార్లు తాగుతుంటారు. అయితే చాలా మంది టీ తాగడం వలన తలనొప్పి తగ్గుతుంది అని చెబుతుంటారు. అంతే కాకుండా ఆఫీసుల్లో కూడా వర్క్ చేసేటప్పుడు మైండ్ ఫ్రెష్‌గా ఉండాలని, తలనొస్తుందని టీ తాగడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. మరి నిజంగానే టీ తాగితే తలనొప్పి తగ్గుతుందా? అసలు వాస్తవం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. టీ తాగడం వలన తక్షణ శక్తి లభించి, ఎనర్జిటిక్‌గా ఉంటారు. అయితే తలనొప్పి తగ్గుతుందా అంటే? టీ అనేది తలనొప్పి పెరిగేలా చేస్తుంది అంటున్నారు కరెంట్ ఓపీనియన్ ఇన్ న్యూరాలజీ వారు. వారు ఓ సమీక్షలో ప్రచురించగా టీలో ఉండే కెఫిన్ తలనొప్పి పెరిగేలా చేస్తుందని తెలిపారు. అలాగే టీ బదులు హెర్బల్ టీ తలనొప్పి తగ్గేలా చేస్తుందంట. అంతే కాకుండా అల్లం టీ తాగడం వలన త్వరగా తలనొప్పి తగ్గుతుందంట. కానీ టీ తగడం వలన తలనొప్పి పెరిగే ఛాన్స్ ఉందని, అలాగే అతిగా టీ తాగడం వలన చాలా సమస్యలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంతే కాకుండా కొంత మంది టీకి ఎక్కువగా అలవాటు పడటం వలన వారు టీ తాగకపోతే తలనొప్పి లాంటి సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

## కేదార్‌నాథ్ లో వర్షాల బీభత్సంతో తెలుగు యాత్రికుల ఇబ్బందులు
### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేసిన యాత్రికులు

**మన వార్త** ఉత్తరాఖండ్ ప్రజలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా కేదార్‌నాథ్ ప్రాంతంలో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. మందాకిని నది నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది.దీంతో భారీ వరదలు సంభవించి జనజీవనం స్తంభించిపోయింది. ఈ వరదల్లో తెలుగు యాత్రికులు చిక్కుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా నడకమార్గం మొత్తం దెబ్బతినడంతో పాటు గౌరీకుండ్ – కేదార్‌నాథ్ మధ్య 13 మార్గాలు విధ్వంసం అయ్యాయి. దీంతో యాత్రికులు ఎక్కడి వారు అక్కడే చిక్కుకున్నారు. ప్రస్తుతం పోలీసులు, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు వరద పరిస్థితుల కారణంగా రుద్రప్రయాగ్ జిల్లా మేజిస్ట్రేట్ ఇప్పటికే యాత్రను నిలిపివేశారు. బండి సంజయ్‌కు తెలుగు యాత్రికుల మెసేజ్ కేదార్‌నాథ్ వరదల్లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. తమకు వెంటనే సహాయం చేయాలని రిక్వెస్ట్ చేశారు. తనకు మెసేజ్ వచ్చిన వెంటనే బండి సంజయ్ ఉత్తరఖాండ్ ప్రభుత్వంతో మాట్లాడారు. వరదల్లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇదిలా ఉండగా.. సహాయక చర్యలకు సైతం వాతావరణం అనుకూలించడం లేదని తెలుస్తోంది.



# మాజీ మంత్రి క్యాంపు కార్యాలయంలో సంబరాలు



**జహీరాబాద్, ఆగష్టు 3 ( మన వార్త ప్రతినిధి):** మాజీ మంత్రి, జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఎస్సి సామాజికవర్గం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా చంద్రశేఖర్ కు శాలువా, పూలమాల తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాల రాంచందర్, జ్ఞానరత్నం, జైరాజ్, పద్మారావు, ముర్జల్, ప్రకాశం, రాజు, జాన్సన్, మధు, సత్యానంద్, సుభాష్, లక్ష్మయ్య, శాంత్ కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్



**శంకరపట్నం,ఆగస్ట్ 03(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల ఎంపీవోగా కాసగోని ప్రభాకర్ గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వీణవంక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహించిన ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా శంకరపట్నం మండలానికి ఎంపీవోగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన ఎండి ఖాజా బషిరొద్దీన్ సైదాపూర్ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ ను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

# కొత్తగూడెం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 3( మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రపంచ తల్లిపాల దినోత్సవం సందర్భంగా మూడవరోజూ గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు సంరక్షణ రామవరం లో గల గవర్నమెంట్ హాస్పిటల్ సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా గర్భిణీలు 9వ నెల గర్భిణీలు బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వాలని తల్లిపాల అమృతంతో సమానమని ఎటువంటి రోగాలు రాకుండా ఉండడానికి మరియ యు బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టాలని అదేవిధంగా బిడ్డకి వెచ్చదనాన్ని కల్పించాలని అదేవిధంగా బొడ్డు శుభ్రత గురించి మరియు వారం రోజులపాటు స్నానం వాయిదా వేయడం ఒక వారము ఇలా ప్రతి ఒక్క విషయం గర్భిణీలకు బాలింతలకు తెలియజేయడం జరిగింది వారికి బ్రెడు ఫ్రూట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది 28 వార్డ్ అంగన్వాడి టీచర్ ఎల్ కళావతి కే రాజేశ్వరి ఎం ప్రవీణ తల్లులు పిల్లలు బాలింతలు గర్భిణీలు వార్డు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వికలాంగులకు వీల్ చైర్ల పంపిణి



**జహీరాబాద్, ఆగష్టు 3( మన వార్త ప్రతినిధి):** నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు జీవోదయ సోషల్ సెంటర్ ఆధ్వర్యంలో వీల్ చైర్లను పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కోహీర్ మండల పరిధిలో ఉన్న పీచర్యాగడి, మాచిరెడ్డి పల్లి, పైడిగుమ్మల్ గ్రామాల వికలాంగులకు జీవోదయ సోషల్ సెంటర్ సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ ల కో ఆర్డినేటర్ హెూట్ భాస్కర్ చేతుల మీదుగా ఈ వీల్ చైర్లను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరమ్ తరుపున సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చెల్మెడ అనిల్ కుమార్, కోహిర్ మండల అధ్యక్షుడు చీమల ప్రశాంత్, చీమల నవీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం చూపాలి అదనపు కలెక్టర్



**వేములవాడ, ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు,శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లతో ఆయన సమీక్ష నిర్వహించారు,మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పరిష్కరిచడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు,సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రమేష్, రాజేశ్వర్, అన్ని మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# అర్కండ్ల వాగుపై వతెన నిర్మించాలి ..



**– కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించిన మాజీ సర్పంచ్ అనిత –శ్రీనివాస్**

**శంకరపట్నం,ఆగస్టు 03(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం అర్కండ్ల వాగుపై వంతెన నిర్మించాలని మాజీ సర్పంచ్ చెర్ల అనిత–శ్రీనివాస్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శనివారం కరీంనగర్ ఎంపి కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఎన్నో ఏండ్లుగా వంతెన నిర్మాణం కోసం శంకరపట్నం,వీణవంక మండలాల ప్రజలు ఎదురుచూస్తున్నారని, గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని,చాలామంది వాగు దాటే క్రమంలో ప్రమాదాలకు గురి అవుతున్నారని, కేంద్ర నిధుల నుండి వంతెన నిర్మాణమునకు సహకరించాలని మంత్రి బండి సంజయ్ ని కోరారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల్ అగస్టు 04 (మన వార్త ప్రతినిధి)** మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో స్నేహితుల దినోత్సవ కారిక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ మాట్లాడుతూ స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదని ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ తెలిపారు. అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహమని,స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. అమ్మా, నాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు, అన్న మొదలైన బంధాలు ఉంటాయి స్నేహితులను మాత్రం మనమే ఎంచుకుంటాము అని చెప్పారు.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.వీరిని చైర్మన్ మల్లెంపల్లి శ్రీధర్, శ్రీవిద్య, ఎ.జి.ఎమ్ యం.రాజు అభినందించారు.ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ నవీన్ కుమార్,డీన్ ఇలియాజ్ ,సి బ్యాచ్ ఇంచార్జి సంపత్,ప్రైమరీ ఇంచార్జి సునీత, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాజన్న భక్తులతో భక్తి భావం పెంపొందించేలాగా ఆటో డ్రైవర్ల ప్రవర్తన ఉండాలని సీఐ వీర ప్రసాద్



**వేములవాడ, ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న భక్తులతో భక్తి భావం పెంపొందించేలాగా, ఆటో డ్రైవర్ల ప్రవర్తన ఉండాలని సీఐ వీర ప్రసాద్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ , కోరుట్ల బస్టాండ్, జగిత్యాల బస్టాండ్ ఆటో డైవర్స్ తో అలాగే ఆటో ఓనర్లతో సిఐ సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, దురుసుగా ప్రవర్తించకూడదని సూచనలు చేశారు. వారి వెంట ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించాలి రుద్రవరం మాజీ ఎంపీటీసీ



–కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు

**వేములవాడ, ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం తో పాటు ముంపు గ్రామాల ప్రజలు ఉపాధి కోసం ఇతర గ్రామాలకు వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం కోల్పోయారని, ఉన్న ఊరిలో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి చూపించాలని కోరుతూ గత కొద్ది రోజుల క్రితం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి ముంపు గ్రామాల ప్రజలు తమ సొంత ఊరిలోనే ఉపాధి హామీ పనులు చేసుకునేలా అవకాశం కల్పించారు. దీనికి సంబంధించిన అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో తునికి వెంకటి, తునికి మహేష్, రమేష్, గుండెల్లి హనుమాన్లు, ఊరగొండ వేణు, ఎన్ ప్రశాంత్ పాల్గొన్నారు,

## అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన వేములవాడ చారిటబుల్ ట్రస్టు



**–దాతృత్వం చాటుకున్న దాతలు**

**–ఏఎస్పీ శేషాద్రిని చేతులమీదుగా అందజేత**

**వేములవాడ ఆగస్టు 03 ( మన వార్త ప్రతినిధి )** ఈనెల 9న పేదింటి అమ్మాయి వివాహం జరగనుండడంతో పెళ్లికూతురు తల్లి కోసిని లక్ష్మి ట్రస్టును సంప్రదించగా ట్రస్టు మరియూ ఇతర గ్రూపులలో పోస్ట్ చేయగా దాతలు స్పందించి పట్టుచీర, 50కిలోల బియ్యం, 25వేల రూపాయలు విరాళాల రూపంలో అందించగా శనివారం రోజున పెళ్లికూతురు తల్లి లక్ష్మికి ఏఎస్పీ శేషాద్రిని చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. ట్రస్టు సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేసిన 24 గంటల్లో స్పందించి విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, తోట రాజు, నంది సాయికుమార్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి



**–మిలుకూరి వాసుదేవ రెడ్డి.**

**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):** కేరళ రాష్ట్రంలో జరిగిన వరద బీభత్సానికి కేంద్ర ప్రభుత్వం స్పందించి వరద బాధితులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.భారీవర్షాల కారణంగా కేరళలోని వయనాడ్ లో వరద బీభత్సానికి ఇండ్లు నేలమట్టమై, ఉండటానికి నీడ లేక తినడానికి తిండి లేక అలమటిస్తున్న వరద బాధితులకు సిపిఎం పార్టీ అధ్వర్యంలో నాయకులు జమ్మికుంట పట్టణంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో జరిగిన వరద బీభత్సానికి సుమారు 3వందల మంది మృత్యువాత పడ్డారని 50 శిబిరాల్లో బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇలాంటి విపత్తు సమయంలో పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం రాజకీయం మాట్లాడటం సరికాదన్నారు.కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు జక్కుల రమేష్,చెల్పూరి రాములు, జక్కుల రమేష్,వడ్లూరి కిషోర్, కన్నం సదానందం,సిరికొండ పోచయ్య,చల్ల సంపత్, ప్రశాంత్, రాజేందర్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యోదయ విద్య సంస్థలలో బోనాల పండుగ సంబరాలు



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల వేడుకలు జమ్మికుంట పట్టణంలోని విద్యోదయా పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండ పై ప్రమిదలతో బోనాలు తయారు చేసి సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిలు అమ్మవారికి బోనం సమర్పించారు.పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యెబూసి రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రామస్వామి మాట్లాడుతూ తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని అన్నారు.బోనాల ఉత్సవాలు పల్లెల్లోనే కాకుండా, విదేశాల్లో సైతం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామస్వామి డైరెక్టర్ జ్యోతి, ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేసిన ఏఎస్పి



**వేములవాడ ఆగస్టు 03 ( మన వార్త ప్రతినిధి )** ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డిపో ఆధ్వర్యంలో డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసే మహిళలకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టగా, లక్కీ డ్రా ద్వారా పేర్లు తీసి, మహిళ ప్రయాణికులకు బహుమతులను ఏఎస్పి శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి స్కీం వర్తించని బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం వర్తిస్తుందని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్ తో పాటు ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

## సంస్మరణ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్



**వేములవాడ, ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని జి ఆర్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఇటీవల మరణించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపా దేవి సంస్మరణ సభలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు,అనంతరం మేడిపల్లి సత్యం కి మనోధైర్యం కల్పించారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పశువైద్యాధికారిగా డాక్టర్ కే ఉషారాణి బాధ్యతలు చేపట్టారు. జమ్మికుంట పట్టణంలోని పశు వైద్యశాలలో విధులు నిర్వర్తించిన డాక్టర్ మ%శీ%జుదర్ కమలాపూర్ మండల%శీ% ఉప్పల్ గ్రామానికి బదిలీపై వెళ్లారు. నూతన అధికారిగా కే ఉషారాణి బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్తున్న డాక్టర్ మ%శీ%జుదర్ ను కార్యాలయ సిబ్బంది, ప్రముఖ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రావు,శ్రీనివాస్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ హర్షణీయం




**గజ్వేల్ ఆగస్టు 3(మన వార్త ప్రతినిధి జీ మురళి)** రెండవ విడత రైతు రుణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారుక్ జానీ శుక్రవారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ యువ నాయకుడు ఫారుక్ జానీ మాట్లాడుతూ ఎన్నికల హామీ రైతు రుణమాఫీ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతు రుణమాఫీ హర్షించదగ్గ విషయమని, దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని ఏకకాలంలో రుణమాఫీ సాహసం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేశారని, రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అండగా ఉంటారని రైతు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని, ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని, వారికి అండగా ఉంటూ వారితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ,అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవం



**జహీరాబాద్, ఆగష్టు 3 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ నియోజకవర్గం చిరాగ్ పల్లి సెక్టార్ సూపర్ వైజర్ సద్గుణ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెక్టార్ సూపర్ వైజర్ సద్గుణ మాట్లాడుతూ తల్లిపాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రసవం జరిగిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని అన్నారు. తల్లిపాలతో శిశువుకు వ్యాధి నిరోధక శక్తి అందుతుందని, దాని వలన శిష్యులు వ్యాధుల బారిన పడకుండా ఉంటారని, 6 నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. 7వ నెల వయస్సు నుండి అదనపు ఆహారం ఇస్తూ, 2 సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ లు అనుషమ్మ, సులోచన, లక్ష్మి, జగదేవి, చంద్రకళ, గర్భిణీ బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## మండల వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన గొట్టే శ్రావణ్



**శంకరపట్నం,ఆగస్ట్ 03(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా గొట్టె శ్రావణ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆయన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో విధులు నిర్వహించారు. సాధారణ బదిలీలో భాగంగా శంకరపట్నం మండలానికి బదిలీపై వచ్చారు. శనివారం శంకరపట్నం మండల వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు వైద్య సిబ్బంది స్వాగతం పలికారు.

## లక్కీడ్రాలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేసిన ఏఎస్పి

- పాఠశాలలో తరగతి గదులలో వర్షపు నీరు కురవడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది..
- పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి...
- గ్రౌండ్ సదుపాయం లేదు ...



**హనుమకొండ ఆగస్టు 3 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ) :** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ ,జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని బాలసముద్రం, హన్మకొండ మండల కేంద్రంలో ఉన్న హై స్కూల్ లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాల సమస్యలతోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ (ఎంఈఓ) మండల విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో , ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ , కుక్కలు కుమార్ ,, జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ,, జిల్లా సమితి సభలు కుశాల్, శివ పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డిపో ఆధ్వర్యంలో డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసే మహిళలకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టగా, లక్కీ డ్రా ద్వారా పేర్లు తీసి, మహిళ ప్రయాణికులకు బహుమతులను ఏఎస్పి శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి స్కీం వర్తించని బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం వర్తిస్తుందని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్ తో పాటు ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

# స్వచదనం, పచ్చదనం పై సమీక్ష



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):** గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ఈనెల 5వ తేదీ నుండి తొమ్మిదో తేదీ వరకు స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జమ్మికుంట మండల ప్రజా పరిషత్ అధికారి భీమేశ్ తెలిపారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలు వివరించారు. ఐదో తేదీ మొదటి రోజున పబ్లిక్ ఇనిస్ట్యూట్లు, అంగన్వాడి కేంద్రాలు, పిహెచ్ సి లు, బస్ స్టాప్ లో హాస్టల్ లో శుభ్రం చేయడం. అన్ని గృహాల నుండి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించడం మరియు కంపోస్టు తయారీపై ప్రజలు అవగాహన కల్పించడం. ఆరో తేదీన తాగునీరు సరఫరా ఇంకుడు గుంతల నిర్మాణం,గ్రామానికి దూరంగా ఆవాసాలు వెనుకబడిన తరగతుల కాలనీలను సందర్శించి అక్కడ త్రాగునీటి పరిస్థితిని సమీక్షించడం, చెరువులు కుంటలు అంటే నీటి మరణాలను సందర్శించి వాటి సంరక్షణ,7వ తేదీన మురుగు కాలువల నిర్వహణ, నీరు నిలువ ఉండే ప్రాంతాలను శుభ్రం చేయడం,గుంతలను పూడ్చడం వంటి చేపట్టడం, ప్రభుత్వ స్థలాలను ప్రజా స్థలాలను శుభ్రపరచడం,ఎనిమిదవ తేదీన సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడులు నివారణ చర్యలు చేపట్టడం, గామోసియా చేపలు గ్రామపంచాయతీల సమీపంలోని నీటి టాగులలోకి వదిలిపెట్టడం, 9వ తేదీన అన్ని గ్రామపంచాయతీలలో అన్ని గృహాలలో డ్రైడే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. శిధిలమైన భవనాలు గోడలు తొలగించడం వంటి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, శ్రీకాంత్,గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల వివో లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి



–సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

–పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ కు వినతి పత్రం అందించిన సిపిఐ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 3( మన వార్త ప్రతినిధి )**

పాల్వంచ: నేషనల్ హైవే ఉన్న ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ను కోరారు. ఈ మేరకు సీపీఐ నాయకుల బృందం శనివారం డీఎస్పీను కలిసి ట్రాఫిక్ సమస్యపై వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో నేషనల్ హైవే ఉండటంతో నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయని ఈ క్రమంలో స్థానిక ప్రజలు ప్రధాన రహదారి భద్రంగా దాటే పరిస్థితి లేదని తెలిపారు. నేషనల్ హైవే కావడంతో భారీ వాహనాలు అతివేగంగా ప్రయాణిస్తున్నాయని దీనితో వివిధ పనుల మీద కాలనీల నుండి బయటకు వస్తున్న ప్రజలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని దమ్మపేట సెంటర్, అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ సెంటర్లలో సోలార్ ప్యానల్ తో కూడిన ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయటం వలన ఈ ప్రాంత ప్రాంత ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడచ్చని అన్నారు. ఉదయం సాయంత్రం పూట ఆఫీసులో విద్యాసంస్థలు సమయాల్లో పోలీస్ సిబ్బందిని ప్రధాన కూడళ్లలో ఉంచి ట్రాఫిక్ ని నియంత్రించాలని కోరారు. స్పందించిన డీఎస్పీ ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం డీఎస్పీ సతీష్ కుమార్ ను సిపిఐ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, పీవీ నాగేశ్వరరావు, జకరయ్య, ఎస్.కె లాల్ పాషా, కోమటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రౌడీల ప్రవర్తించిన దానం నాగేందర్ కు బండి మోహన్ హెచ్చరిక



**జహీరాబాద్, ఆగష్టు 3 (మన వార్త ప్రతినిధి):** ప్రజాస్వామ్య ప్రభుత్వంలో పవిత్రమైన చట్ట సభలో వీధి రౌడీల ప్రవర్తించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ బండి మోహన్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా దానం నాగేందర్ రౌడీలా వ్యవహరిస్తూ, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బూతులు మాట్లాడుతూ, సభ్య సమాజం సిగ్గుపడేలా దుర్భాషలాడడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వం అతడికి వత్తాసు పలకడం విచారకరమన్నారు. శాసన సభలో తను మాట్లాడిన తీరు, సీనియర్ నాయకులకు కనీస గౌరవం ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రమే తలదించుకునే విధంగా మాట్లాడిన దానం నాగేందర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఖబర్దార్ దానం నాగేందర్ మాటలు జాగ్రత్తా, రాత్రిపూట బారు ముందు బీడీలు, బీరులు అమ్ముకునే నీవు, ఎంజీబీఎస్ బస్టాండ్ లో దొంగతనం చేసే నీవు, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నీవు, ఎక్కువ మాట్లాడుతున్నావ్ బిడ్డా... జాగ్రత్త, నాలుక కోసేస్తాం, గుడ్లు పీకి గోటిలాడుతాం అని హెచ్చరించారు. హైదారాబాద్ లో తిరుగనివ్వ అనడానికి, హైదరాబాదు నీ అయ్య జాగిరి కాదని అన్నారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రా చూసుకుందాం..., మళ్ళీ పోటీ చెయ్ అప్పుడు నిరూపించుకో అని బిఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు బండి మోహన్ తో పాటు పట్టణ అధ్యక్షులు ఎర్రోళ్ల శివప్ప పత్రిక ద్వారా దానం కు సవాల్ విసిరారు.

## గోరంటలు అడవి ప్రాంతంలో పులి సంచలనం



**గంభీరావుపేట జూలై 3మన వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్లజిల్లా గంభీరావుపేటగోరంటాల గ్రామంలోపులి సంచలనంనిన్న రాత్రికొమిరి శెట్టిచంద్రంరైతురెండు ఆవులనిపులి చంపి తినడం జరిగింది. కావున గోరంటాలమరియుసమీపగ్రామాలప్రజలురైతులుజాగ్రత్తగాఉండాలనిఫారెస్ట్ అధికారులుతెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కు ఘన సన్మానం



**కరీంనగర్,ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):** సమగ్ర కుల గణన ముగింపు యాత్ర సందర్భంగా రెవెన్యూ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బొకే అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం లో నిరంతరం కార్యక్రమాలు చేపడుతు చురుకుగా పాల్గొని , బీసీల సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తు , అవతలి వారు ఏమన్నా పట్టించుకోకుండా బీసీ ఉద్యమకారుడిగా సభలలో అందరినీ ఉత్తేజ పరుస్తూ సభను విజయవంతం చేయాలని అందరితో కలిసికట్టుగా పనిచేస్తున్న దొగ్గలి శ్రీధర్ కు ఈ చిన్న సన్మానం అని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులే విద్యుత్ వైర్లను సరిచేసుకుంటున్న వేళ



**శంకరపట్నం,ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** వ్యవసాయ మోటార్లకు సరఫరా అయ్యే విద్యుత్ వైర్లు లూజ్ ఉండడంతో రైతులే లూజ్ లైన్ స్పేసర్స్ అమర్చుకుంటున్నారు.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ సబ్స్టేషన్ పరిధిలోని చింతలపల్లి ఫీడర్ వద్ద వ్యవసాయ మోటర్లకు సరఫరా అయ్యే విద్యుత్ వైర్లు ఈదురు గాలులు వీచినప్పుడు లూజ్ లైన్ స్పేసర్స్ లేకపోవడంతో తీగలు తగిలి ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలోనే లూజ్ వైర్లు గుర్తించి విద్యుత్ పోల్లు వెయ్యాలని ట్రాన్స్కో అధికారులు ఆదేశించినప్పటికీ,వాటిని గుర్తించడానికి అధికారులు విఫలమయ్యారు. ఈ ఖరీఫ్ సీజన్లో వరినాట్లు వేసినప్పటికీ నిచ్చెన సాయంతో దాదాపు పది చోట్ల రైతులే లూజ్ వైర్లలను సరి చేసుకుంటూ నానా తంటాలు పడుతున్న దృశ్యం ఇది.

## తలకొక్కుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణి



**గజ్వేల్ ఆగస్టు 3 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి దుర్గా ప్రసాద్,కార్యదర్శి మధు సూధన్,ప్రధానోపాధ్యాయుడు లతీ సైదా,ఉపాధ్యాయులు యాదవ రెడ్డి,శ్రీనివాస్,నాయకుడు క్రాంతి కుమార్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మీడియా సమావేశం..



**-ఆది శ్రీనివాస్ కామెంట్స్**

**వేములవాడ ఆగస్టు 03 ( మన వార్త ప్రతినిధి)**

గత పదేళ్లుగా బీజేపీ, బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు వేములవాడ రాజన్న ఆలయానికి ఎన్ని నిధులు తెచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలేదు, ఎలా ప్రభుత్వ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు.ప్రజలు ఆశీర్వాదం చేసి ఎన్నుకున్నారు. 2024-25 లో బడ్జెట్ లో రాజన్న ఆలయానికి 50 కోట్లు పెట్టించాము.బీజేపీ, బి ఆర్ ఎస్ నాయకులు ఎం సమాధానం చెబుతారు.. బీజేపీ ప్రభుత్వం రాజన్న ఆలయానికి ఎం చేసింది,దేశ ప్రధాని హోదాలో నరేంద్రమోడీ వచ్చి ఏం ప్రకటన చేయలేదు.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధి నీ విస్మరించారు.మేము ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోదాలో విటిడి ఏ పై మీటింగ్ పెట్టాడు, ఏడాది కాకముందే రాజన్న ఆలయ అభివృద్ధి కోసం 50 కోట్లు బడ్జెట్ లో పెట్టాం.బీజేపీ నాయకులు బేషరతుగా మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం చేయాలిగత మాజీ ఎమ్మెల్యే సోషల్ మీడియా లో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు..ఏటా 100 కోట్లు బడ్జెట్ లో పెడుతా అని చెప్పినా కెసిఆర్ మోసం చేశారు.నేను మా మంత్రుల సహకారంతో 50 కోట్లు పెట్టించాను.. బీజేపీ నాయకులు రాజకీయం కోసం మాత్రమే ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసారు..ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలి.రైతాంగానికి ఆదుకోవాలని ఎల్లంపల్లి రెండవ దశ నిర్మాణం కోసం నిధులు వెచ్చించాము..హంగు ఆర్భాటాలు మేము చేయడం లేదు, రంగుల రంగుల బ్రోచర్లు మేము ఏనాడూ విడుదల చేయలేదు..

## విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి



**-పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 3 (మన వార్త ప్రతినిధి)**

సుజాతనగర్ మండలంలో, విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని%దీ=ా% పార్టీసుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు సుజాతనగర్ మండలం లో 20 గ్రామ పంచాయతీల్లో గ్రామీణ ప్రాంతాల్లో అధిక వర్షాల వల్ల డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, లాంటి విషజ్వరాల సంఖ్య అధికంగా ఉన్నాయని 20 గ్రామ పంచాయతీల్లో తక్షణమే హెల్త్ క్యాంపు నిర్వహించాలని వైద్యాధికారులకు కోరారు, మండల అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ అధికారులు స్పందించి ఎమ్మటే గ్రామాల్లో కుపోయినడ్రైనేజీలు శుభ్రంగా చేయాలని దోమలు విపరీతంగా పెరిగాయని, వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలనిప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని గ్రామీణ ప్రాంతాల్లో నుంచి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల మండల కార్యాలయాన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలను %దీ=ా% పార్టీ ఆధ్వర్యంలో. ప్రజలను కూడగట్టి సుజాతనగర్ మండల కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన చేసి కార్యాలయాలను స్తంభింప చేస్తామని స్తంభింప చేస్తామని అధికారులకు హెచ్చరిస్తున్నామువిషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి.

## నేటి తరాలకు ఆదర్శనీయుడు సున్నం రాజయ్య



**-సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 3 (మనవార్త ప్రతినిధి)**

సున్నం రాజయ్య నాలుగవ వర్ధంతి సభ సుజాతనగర్ సిపిఎం ఆఫీస్ నందు వీర్ల రమేష్ గారి అధ్యక్షతన సున్నం రాజయ్య గారి నాలుగో వర్గం సభ జరిగింది ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య గారు మాట్లాడుతూ సున్నం రాజయ్య మూడుసార్లు భద్రాచలం శాసనసభ్యుడుగా సిపిఎం రాష్ట్ర నాయకుడిగా ఆదివాసీల ఆరాధ్యుడుగా గిరిజన ప్రజలందరికీ పోడు భూముల దక్కేవరకు పోరాటం చేసిన మహా నాయకుడు అని కేసిఆర్ ప్రభుత్వం కామ్రేడ్స్ సున్నం రాజయ్య గారిని మంత్రి పదవి ఇస్తానని ప్రలోభాలకు గురి చేసినప్పుడకి పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి భారత కమ్యూనిస్టు పార్టీ మాస్టర్ బాటలో నిలిచినటువంటి మహనీయుడని ఆయన నడిచిన బాటలో నేటి తరాలు నడిచి పార్టీకి పూర్వవైవం తేటమే సున్నం రాజకీయ ఘనమైన నివాళులని ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాత్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్.కొమరె రెడ్డి. రాసాల హనుమంతు ఎస్కే బాబా వీర్ల ముత్తయ్య. కృష్ణ. నవీన్. శ్రీశైలం.రవి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ వైభవం రాబోతున్న పాత కూరగాయల మార్కెట్



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):** పాత కూరగాయల మార్కెట్ ను చదును చేయిస్తున్న కాంగ్రెసు పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు.జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి కోరపల్లీ, విలాసాగర్ బిజిగిరి షరీఫ్ గ్రామాలకు వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న పాత కూరగాయల మార్కెట్ ను గత రెండు సంవత్సరాల క్రితం బీ ఆర్ ఎస్ హయములో కూల్చివేసి, కూరగాయల విక్రయ దారులను నూతన కూరగాయల మార్కెట్ కు తరలించారు. అప్పటినుండి పాత కూరగాయల మార్కెట్ స్థలం నిరుపయోగంగా మారింది. నూతన కూరగాయల మార్కెట్లో కొనుగోల్లు అంతంత మాత్రమే జరిగేవి విక్రయ దారులు నానా అవస్థలు పడుతున్నారని, తిరిగి పాత కూరగాయల మార్కెట్లో కూరగాయలు అమ్ముకోవడానికి ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు కూరగాయల విక్రయ దారులు,హోల్సేల్ దారులు విన్నవిచ్చారు.మంత్రి స్పందించి హామీ ఇవ్వడంతో, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు పాత కూరగాయల మార్కెట్ స్థలాన్ని శనివారం చదును చేయించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ ను గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విచక్షణారహితంగా కూల్చివేసి కూరగాయల విగ్రహాలను పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా పాలన భాగంగా మంత్రి సూచనల మేరకు ఒక కోటి 85 లక్షల వ్యయంతో బాధ కూరగాయల మార్కెట్ స్థలంలో అధునాతన రైతులు నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. కూరగాయల విక్రయ దారులు మాట్లాడుతూ పాత కూరగాయల మార్కెట్ కూల్చివేతతో మా బతుకులు దయనీయంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకు తెరువు చూపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను పాత కూరగాయల మార్కెట్ లో నూతన భవనానికి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. వారి ఆదేశాల మేరకు ఇన్చార్జి ప్రణవ్ సూచనలతో కాంగ్రెస్ పార్టీ స్థానిక కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కూల్చివేతకు గురైన పాత కూరగాయల మార్కెట్ స్థలాన్ని చదును చేస్తున్నట్లు తెలిపారు. మళ్లీ మార్కెట్ కు పూర్వ వైభవం రాబోతున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఎక్సైజ్ శాఖలో అక్రమాలు..

**-కాగ్ నివేదికలో సంచలన విషయాలు**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 4, (మనవార్త)**

తెలంగాణ ఎక్సైజ్శాఖకు పన్ను చెల్లింపు విషయంలో రూ.77 కోట్ల అక్రమాలు జరిగినట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. అవకతవకలు అన్నీ 2017-22మధ్య జరిగినట్లు తనిఖీల్లో గుర్తించామని తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పని తీరుపై కాగ్ మండిపడింది. 179కేసులకు సంబంధించి పన్నులు తక్కువ చెల్లించడం, ఆలస్యంగా చెల్లించినా అపరాధ రుసుం వసూలు చేయకపోవడం చేశారని వెల్లడించింది. అలాగే అసలు పన్నులే చెల్లించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంది. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని, ఇప్పటివరకూ ఎలాంటి స్పందన లేదని చెప్పింది. రాష్ట్రానికి నివేదిక ఇచ్చిన అనంతరం ఎక్సైజ్ శాఖ 11కేసుల్లో రూ.11లక్షలు వసూలు చేసినట్లు కాగ్ తెలిపింది.2018 డిసెంబరు నుంచి 2022 మార్చి మధ్య 6 ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాల పరిధిలో అపరాధ రుసుం చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు కాగ్ తెలిపింది. 46 బార్ అండ్ రెస్టారెంట్లు తమ లైసెన్సుల పునరుద్ధరణ రుసుం, వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను చెల్లింపుల విషయంలో ఆలస్యం చేసినట్లు తెలిపింది.

## కిష్టారెడ్డి పేట సమస్యలను పరిష్కరించండి




**-అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఈర్ల రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

**అమీన్పూర్ (మన వార్త ప్రతినిధి):** కిష్టారెడ్డిపేట్ గ్రామ పంచాయతీలో గల వివిధ కాలనీలలో మంజీరా నీటి సమస్యలపై,అక్రమ కట్టడాల నివారణకు,రోడ్లు, డ్రైనేజీ,ఎలక్ట్రిసిటీ వంటి సమస్యల పరిష్కారానికి అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు అధ్వర్యంలో కిష్టారెడ్డి పేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ పంచాయతీ ఈవో రమేష్ కి మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ మెమోరాండంలో పొందుపరచిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశానని తెలిపారు.సమస్యల పరిష్కారం పట్ల తాత్సారం జరిగిన పక్షంలో నిరాహార దీక్షకైనా వెనుకాడబోనని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజిరెడ్డి,శ్రీహరి,ఈర్ల భాస్కర్,రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్,మండల యువమోర్చా అధ్యక్షులు మణికంఠ చారి,మహిళా నాయకురాలు అనూష,శాంతి కుమారి,పంచాయతీ పరిధిలో ఉన్న పలు కాలనీల అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జ్ లు,మండల బూత్ అధ్యక్షులు,బూత్ ప్రధాన కార్యదర్శులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

